బజ్జేల బండి నిర్వాహకుడిని ఓటు అభ్యర్థిస్తున్న వినోద్ సతీమణి మాధవి, మహిళా నేతలు

సిరిసిల్లలో వినోద్ సతీమణి ప్రచారం

సిరిసిల్ల టౌన్, మే 2: సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి గురువారం ముమ్మర ప్రచారం చేశారు. బీవైనగర్‌లోని గోల్డెన్ టెంపుల్‌లో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని 31, 32, 33, 34, 35 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి గడప గడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకాలంలో కేసీఆర్ వెన్నంటి నిలిచిన వ్యక్తి వినోద్‌కుమార్ అని పేర్కొన్నారు. రాష్ట్ర సాధనతో పాటు అభివృద్ధిలో తనవంతు కృషి చేశారని తెలిపారు. వినోద్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, తదితరులు ఉన్నారు.

రాజన్న సేవలో తొగుట పీఠాధిపతి

మాధవానందకు స్వామివారి ప్రసాదం అందజేస్తున్న ఈవో

వేములవాడ టౌన్, మే 2: వేములవాడ రాజరాజేశ్వరస్వామివారిని గురువారం తొగుట పీఠాధిపతి మాధవానందస్వామి దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి అభిషేక పూజలు చేశారు. అద్దాల మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఈవో కృష్ణప్రసాద్ స్వామివారి ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, తిరుపతిరావు, ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, ఈవో సీసీ ఎడ్ల శివసాయి ఉన్నారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఆంజనేయులు

కోనరావుపేట, మే 2: నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ ఆంజనేయులు ప్రజలను కోరారు. ధర్మారంలో సైబర్ నేరాలతో పాటు 100 డయల్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తలెత్తితే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All

NAME CHANGE

★Muthyala Himesh Chandra Reddy, S/o. Muthyala Sripal Reddy, H.No. 10-399, Yellareddypet Proper & Mandal Rajanna Sircilla Dist. My Son Name was changed as Muthyala Sree Saketh reddy S/o. Muthyala Sripal Reddy.
NTK-311298

CHANGE OF NAME

★I, ADUMYAKALA NITHIN S/o. ADUMYAKALA LAXMIRAJAM, R/o. 3-63, FAZIL NAGAR, VEMULAWADA, RAJANNA SIRCILLA, TS. Changed My Name As ADUMYAKALA NITHIN YADAV S/o. ADUMYAKALA LAXMAN
NT-334252

★I, KOREPU MANJULA W/o. KOREPU SRIDHAR, R/o. 2-17, HANUMANJIPET, V/o. VEMULAWADA RURAL, RAJANNA SIRICILLA, TS. Changed My Minor Daughter Name' From KOREPU SMARANI to KOREPU MANISHA
NT-334252

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కారుకు ఓటేద్దాం..వినోద్‌ను గెలిపిద్దాం

- కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ముమ్మర ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి ఓట్లడిగిన గులాబీ శ్రేణులు
- ప్రచారంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ, న్యాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

వేములవాడ, మే 2: వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు గురువారం ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గన్నమనేని రామారావు, నాయకులు వెంగళ శ్రీకాంత్‌గౌడ్, పోతు అనిల్, ప్రేమ్‌చారి, మహేందర్‌యాదవ్, శంకర్ ఉన్నారు.

వేములవాడ రూరల్, మే 2: వేములవాడ మండలం మారుపాక, హన్మాజీపేట, సంకెపల్లి, అనుపురంతో పాటు పట్టణంలోని శాత్రాజుపల్లి వార్డులో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. శాత్రాజుపల్లిలో ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి గడపగడపకు వెళ్లి కారుకు ఓటేయాలని అభ్యర్థించారు. అలాగే మారుపాకలో ఎంపీపీ బూర వజ్రమ్మబాబు ఆధ్వర్యంలో ఓట్లడిగారు. ప్రచారంలో గొనెల సత్తయ్య, తుమ్మల రవి, శ్రీను, కొండస్వామి, సతీశ్‌రెడ్డి, శ్రీనివాస్, మధు, జనార్దన్‌రెడ్డి, జంకె శ్రీనివాస్‌రెడ్డి, పసుల అంజి ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, మే 2: కరీంనగర్ పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ తంగళ్లపల్లి టౌన్ అధ్యక్షుడు బండిజగన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ ఎంపీపీ అంజయ్య, పడిగెల రాజు, మాట్ల మధు, వేణుగోపాలరావు, బియ్యాల కొండల్‌రావు, జక్కుల రవీందర్, రాజు, శ్రీకాంత్, కురమ రాజయ్య, కుంటయ్య, అడ్డగట్ల భాస్కర్, విజయేందర్‌రెడ్డి, కర్నెబాలయ్య, మోతే మహేశ్, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు, మా లపల్లె, బాబాజీనగర్, తుర్కకాశీపల్లె, తండా లో పార్టీ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే రగుడు, చంద్రంపేట, రాజీవ్‌నగర్, ముష్టిపల్లి, చిన్నబోనాల, పెద్దబోనాల, సర్దాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, పాతూరి రాజిరెడ్డి, ఓగ్గు ఉమ, రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పోచవేణి సత్య, పోచవేణి ఏల్లయ్య, సీనియర్ నేత బొల్లి రాం మోహన్, విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, ఎరవెల్లి వెంకటరమణారావు, బాలరాజుగౌడ్, బూర తిరుపతి, మేడుదుల దేవయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, షేక్ అలీ, కంది భాస్కర్‌రెడ్డి, నర్మేట ప్రభుదాస్, గుగ్గిల్ల అజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

వినోద్ గెలుపు కోసం పూజలు

సిరిసిల్ల రూరల్, మే 2: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ భారీ మెజార్టీతో గెలువాలని ఇందిరమ్మకాలనీలోని పోచమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి అనుగ్రహంతో బీఆర్ఎస్ తప్పక విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యేముల శ్రీమతి, మాజీ ఉపసర్పంచులు వేముల శ్రీనివాస్, ఆలువాల సాయిరాం, జక్కని రమేశ్, చిలుక రఘువర్మ ఉన్నారు.

కోనరావుపేట: నిమ్మపల్లిలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న చల్మెడ, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సంటి బాబురావు, గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టిమల్ల లక్ష్మణ్, నేతలు వట్టిమల్ల రవి, బద్దం బాపురెడ్డి, సుధాకర్, ప్రకాశ్, రామిరెడ్డి, శంకర్ ఉన్నారు.

గంభీరావుపేట: కూరగాయల మార్కెట్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కొండూరి, తుల ఉమ

తోట ఆగయ్య ఆధ్వర్యంలో...

ఎల్లారెడ్డిపేట, మే 2: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఎల్లారెడ్డిపేటలో పీఏసీఎస్ చైర్మన్ గుండరాపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు ఎన్గందుల అనసూయ, పందిల్ల నాగరాణి ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కారుకు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యమని వివరించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి ఉన్నారు.

చందుర్తి, మే 2: చందుర్తి, మూడపల్లి, కట్టలింగంపేట, దేవుని తండా గ్రామాల్లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిం చారు. ఇక్కడ మాజీ ఎంపీపీ బండి సంజయ్ కరీంనగర్ ప్రజలకు చేసిందేమీలేదని ఆరోపించారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టే ట మునుగుడు ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనం దం, ఉప్పులూటి గణేశ్, బాబా, అల్లూరి గంగారెడ్డి, దయ్యాల నారాయణ, సింగారపు గంగాధర్, ఈర్ణం రాజేశం, ప్రదీప్, నరేశ్, మోహన్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: కరపత్రాలు పంచుతూ ఓటు అభ్యర్థిస్తున్న తోట ఆగయ్య, ఎంపీటీసీలు రాణి, అనసూయ

కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి

కోనరావుపేట, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్, నయవంచక బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం కోనరావుపేట, నిమ్మపల్లి గ్రామాల్లో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. ఉపాధి పని ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. కారుకు ఓటేస్తేనే న్యాయం జరుగుతుందని చెప్పారు. కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. చెయ్యి గుర్తుకు ఓటేస్తే మొండి చెయ్యే మిగులుతుందన్నారు. కమలం పార్టీని నమ్మితే ఆగమైపోతామని చెప్పారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముప్పం జీవన్‌గౌడ్, నాయకులు గూడూరు ప్రవీణ్, రాఘవరెడ్డి ఉన్నారు.

రుద్రంగి, మే 2: రుద్రంగిలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ పాలనలో అమలు చేసిన పథకాలను వివరించారు. కరపత్రాలు పంచుతూ కారుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఎంపీగా బండి సంజయ్ కరీంనగర్ ప్రజలకు చేసిందేమీలేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి అని పిలుపునిచ్చారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి ప్రశ్నించే గొంతుకకు పట్టంగట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకట స్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మాజీ సర్పంచ్‌లు కేశవరావు, రాజు, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, దయాకర్‌రావు, ద్యానబోయిన రాజేందర్, వెంకటియాదవ్, గంధ్యాడపు రాజు, లక్కిరెడ్డి లతారెడ్డి, హన్మంతరెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, కరువారి శంకర్, చెవుల మల్లేశం, దేవాగౌడ్, మహేశ్‌రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్‌గౌడ్, కిషోర్ తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: పోచమ్మ ఆలయంలో పూజలు

చందుర్తి: ప్రచారం చేస్తున్న నాయకులు

వేములవాడ: 11 వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్: పెద్దూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

వీర్నపల్లి: కరపత్రాలతో ప్రచారం చేస్తున్న నాయకులు

ముస్తాబాద్: ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

ముగిసిన యోగా శిక్షణ

సిరిసిల్ల రూరల్, మే 2: తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో 40 రోజులుగా సాగుతున్న యోగా శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని యోగా గూరూజీ ఉప్పల శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం శిక్షకులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజని ఉన్నారు.

ఆర్థిక సహాయం

వేములవాడ రూరల్, మే 2: మండలంలోని ఫాజుల్‌నగర్‌కు చెందిన దండుగుల మల్లవ్వ ఇటీవల పూడికతీస్తున్న బావిలో క్రేన్‌పడి మృతిచెందగా తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు పల్లపు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రమాదం విషయాన్ని జిల్లా వైస్ చైర్మన్‌తో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలయ్యకు వివరించగా ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ 10 వేలను మల్లవ్వ కుటుంబ సభ్యులకు వితరణ చేశారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివరాత్రి ఐలయ్య, నేతలు సురదాసు, కుమార్, దేవయ్య, రాము, ఉప్పలయ్య, కనకరాజు, రమేశ్, రాకేశ్ ఉన్నారు.

చల్ల ప్యాకెట్ల పంపిణీ

ఇల్లంతకుంట, మే 2: మండలంలోని పెద్దలింగాపూర్, రామోజిపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలకు కండువాలు, చల్ల ప్యాకెట్లను గ్రామానికి చెందిన రైతు నా యకుడు కేతిరెడ్డి నవీన్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఎండ తీవ్రత నేపథ్యంలో వారికి కండువాలు అందించానని చెప్పారు.

మండల విద్యాధికారికి ఘన సన్మానం

బన్నాజిని సన్మానిస్తున్న ఎంపీపీ

ఇల్లంతకుంట, మే 2: పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు మండల విద్యాధికారి బన్నాజిని గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణారెడ్డి శాలువాతో సన్మానించారు. ఎంతోవో ప్రత్యేక కృషితోనే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ జావిద్ అక్బర్, ఎంపీడీవో శ్రీనివాస మూర్తి, ఎంపీటీసీలు పల్లె ముత్యంరెడ్డి, తీగల పుష్పలత ఉన్నారు.

కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

సిరిసిల్ల టౌన్, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తుందంటూ అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎ మ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనీల్‌కుమార్ హితవు పలికారు. గురువారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు సీట్లు కేటాయించని కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ మే 4న చలో హైదరాబాద్ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలన్నారు. మాదిగలను నమ్మించి ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని ప్రకటించారు. గతంలో అధికారంలో ఉన్న కాలంలో ఏనాడూ ఎస్సీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్ పట్టించుకోలేదన్నారు. వర్గీకరణపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ కేవలం మాదిగల ఓట్ల కోసమే కపట నాటకాలు ఆడుతుందన్నారు. మే 4న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మాదిగల ఆత్మగౌరవ సభకు ప్రతి గ్రామం నుండి భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎలగందుల బిక్షపతి, పసుల భేష్‌కుమార్, కానాపురం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పనికి తగిన వేతనమేది?

అధికారుల తీరుపై కూలీల ఆగ్రహం

ఏపీవోకు సమస్యలను వివరిస్తున్న కూలీలు

చందుర్తి, మే 2: ఉపాధి పనుల్లో పనికి తగిన కూలి ఇవ్వడం లేదంటూ కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సిబ్బంది సాంకేతిక కారణాల పేరిట తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని గగ్గోలు పెట్టారు. గురువారం చందుర్తిలో చోటుచేసుకున్న ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చందుర్తి శివారులోని అటవీ ప్రాంతంలో గల చీకటి లోయ ప్రాంతంలో మార్చి నుంచి దాదాపు 300 మంది కూలీలు ఉపాధి హామీ పథకంలో భాగంగా కందకాలు తీసే పని చేస్తున్నారు. కూలి పనుల వివరాల నమోదులో తప్పులు దొర్లుతున్నాయని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఏపీవో రాజయ్య గురువారం పనులను పరిశీలించగా తప్పులు జరిగినట్లు గుర్తించారు. సిబ్బంది ఇష్టానుసారంగా హాజరు వేస్తున్నారని. తమకు మరో టెక్నికల్ అసిస్టెంట్‌ను కేటాయించాలని ఏపీఓ ను కోరారు. అయితే టీఏ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని కూలీల సమస్య పరిష్కారంలో జాప్యం చేస్తున్నారని వాపోయారు. ఈ విషయమై ఏపీవోను వివరణ కోరగా సాంకేతిక సమస్య వల్ల కూలీల వివరాల నమోదులో జాప్యం జరిగిందని సమస్యను పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు.

రాజన్న హుండీ @ 1.52 కోట్లు

వేములవాడ టౌన్, మార్చి 2: వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి హుండీ ఆదాయం రూ. 1.52 కోట్లు సమకూరినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ వెల్లడించారు. గురువారం రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై నిర్వహించిన ఈ హుండీ లెక్కింపులో 218 గ్రాముల బంగారం, 11 కిలోల 500 గ్రాముల వెండి సమకూరినట్లు, ఈ ఆదాయం కేవలం 21 రోజులది మాత్రమేనని వారు వెల్లడించారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు, పర్యవేక్షకులు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కోరెంలో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ రావాలి

కోరెం గ్రామస్తులతో మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు

బోయినపల్లి, మే 2 : కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ అత్తగారి ఊరైన కోరెంలో భారీ మెజార్టీ కట్టబెట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు ప్రజలను కోరారు. గురువారం గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలతో విడివిడిగా సమావేశమయ్యారు. కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కోరెం గ్రామ అభివృద్ధికి చెన్నాడి కుటుంబం గ్రామంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ కిషన్‌రెడ్డి, నాయకులు సృజన్‌రెడ్డి, ఆనందరెడ్డి తదితరులు ఉన్నారు.

బ్యాలెట్‌యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి

కలెక్టరేట్, మే 2: లోక్ సభ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు అదనంగా కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయిందని కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి

కలెక్టరేట్, మే 2: లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకొనే అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ సూచించారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి పోలింగ్ ఏర్పాట్లు, సన్నద్ధతపై కలెక్టర్లు, ఎస్పీలు, ముఖ్య అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు పి.గౌతమి, ఖీమ్యానాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితేశ్ వ్యాస్ మాట్లాడుతూ పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పెంచిన విషయంపై ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. డబ్బులు, మద్యం కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో 3 లక్షల 20 వేల 341 మంది ఓటర్లకు (67.76%) ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశామని చెప్పారు.

ధాన్యం కుప్పలు దగ్ధం

ముస్తాబాద్, మే 2: మండలంలోని రామలక్ష్మణపల్లెలో ధాన్యం కుప్పలకు నిప్పుకుంటుని దగ్ధమయ్యాయని మాజి సర్పంచ్ దమ్మ రవీందర్‌రెడ్డి తెలిపారు. రైతులు రైతు వరి కోసిన తరువాత కొయ్యగాళ్లకు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగి జెల్ల ఎల్లయ్య , పాక దేవయ్య గడ్డివాము పశువుల దొడ్డి దగ్ధం కాగా పాక రామస్వామి కరెంట్ వైర్ పైపులు స్టార్టర్ డబ్బా కాలిపోయినట్లు తెలిపారు. సుమారు రూ. 3 లక్షల పైగా నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. సిరిసిల్ల ఫైర్ ఇంజిన్ కు సమాచారం ఇవ్వడంతో సకాలంలో చేరుకొని మంటలను ఆర్పివేశారని పేర్కొన్నారు.

వేసవి క్రీడా శిక్షణ

ఇల్లంతకుంట, మే2 : మండల కేంద్రంలోని స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మే 5 నుంచి 31 వరకు వేసవి ఉచిత క్రీడా శిక్షణ తరగతులు నిర్వహిస్తామని యూత్ సభ్యుడు మామిడి రాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పక్కన గల మైదానంలో శిబిరం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఆసక్తి గల క్రీడాకారులకు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ , అథ్లెటిక్స్‌లో శిక్షణ తరగతులను తెలంగాణ రాష్ట్ర క్రీ డా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన, క్రీడల శాఖ సౌజన్యంతో ఇల్లతంకుట స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నార